**చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు ముమ్మరం**


2



TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక


# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం జూన్ 11,2024








సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూన్ 11,2024 పేజీలు :8 వెల :రూ 6/-




# ఆరు నూరైనా రైతు రుణమాఫీ పంద్రాగస్టుకు పక్కా

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15లోగా తెలంగాణలో రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దీనికి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రూ.2 లక్షల వరకు రుణాలున్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. బ్యాంకర్ల నుంచి పూర్తిస్థాయిలో రైతుల రుణాల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలన్నారు. రుణమాఫీకి అవసరమైన వ్యయాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని నిర్దేశించారు. కటాఫ్ తేదీ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై సోమవారం వ్యవసాయ, సహకారశాఖల అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని అధికారులకు సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలు కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రుణమాఫీ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధుల సమీకరణ, కటాఫ్ తేదీ, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది రుణగ్రహీతల విషయంలో ఏం చేయాలి.. తదితర అంశాలపైనా ఈ సందర్భంగా సమాలోచనలు చేశారు. రైతు భరోసా, పంటల బీమా తదితర అంశాలపైనా చర్చించినట్లు మిగతా 2 పేజీలో

# కేబినెట్ పై ఉత్కంఠ

## మంత్రి వర్గ కూర్పు పై చంద్రబాబు కసరత్తు

### సీనియర్లకు మంత్రి పదవులు దక్కే అవకాశం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్ర మంత్రివర్గ కూర్పు ఎలా ఉంటుందన్న దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మంత్రివర్గంలో ఏ ప్రాంతానికి, ఏయే వర్గాలకు ఎంత ప్రాధాన్యమివ్వాలి.. మిత్రపక్షాలకు కేటాయించే స్థానాలెన్ని.. సీనియర్లు, జూనియర్ల మధ్య సమతూకం ఎలా పాటించాలన్న అంశాలపై తెదేపా అధినేత చంద్రబాబు చేస్తున్న కసరత్తు దాదాపు కొలిక్కివచ్చిందని సమాచారం. మంగళవారం సాయంత్రానికి మంత్రివర్గంలోకి తీసుకునే వారికి స్వయంగా ఆయనే ఫోన్ చేసి చెప్పే అవకాశముంది. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో క్యాబినెట్‌లో చేరటం దాదాపు ఖాయమైంది. ఆయన ఒక్కరే ఉప ముఖ్యమంత్రిగా ఉండే అవకాశముంది. పవన్‌తో కలిపి మొత్తం నాలుగు మంత్రి పదవులు జనసేనకు లభించనున్నట్లు సమాచారం. భాజపా అగ్రనాయకత్వం అడిగిన మేరకు ఆ పార్టీ నుంచి ఇద్దరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది.

**ముందు నుంచే కసరత్తు**

విజయంపై ధీమాతో ఉన్న చంద్రబాబు ఎన్నికల ఫలితాలు రాక ముందే మంత్రివర్గ కూర్పుపై కసరత్తు ప్రారంభించారు. ఫలితాలొచ్చాక దాన్ని మరింత ముమ్మరం చేశారు. భారీ సంఖ్యలో 164 స్థానాల్లో ఎన్డీయే అభ్యర్థులు గెలుపొందటంతో.. ఆశావహుల సంఖ్య అంచనాలకు మించి ఉంది. విజయం సాధించిన వారితో వన్ టు వన్ సమావేశమయ్యేందుకు ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు.. తొలిసారి ఏ ఒక్కరితోనూ విడిగా భేటీ కాలేదు. దీంతో మంత్రివర్గంలో స్థానం కోసం నేరుగా కలిసి విజ్ఞప్తి చేసుకునే అవకాశమే ఎవరికీ రాలేదు. కనీసం 20- 30మంది సమక్షంలోనే అందరినీ కలిశారు. కొందరు రెండేసిసార్లు వచ్చినా.. ఇతరుల సమక్షంలోనే మిగతా 2 పేజీలో

**పవన్ కళ్యాణ్, లోకేష్‌లకు కీలకశాఖలు**



# ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసేయం..

**బడుల పునర్నిర్మాణానికి రూ.2 వేల కోట్లు**

**మోదీ, చంద్రబాబు, నేను.. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివాం**

**ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో 90 శాతం అక్కడ చదివిన వారే**

**ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలను.. విద్యార్థులు రావట్లేదన్న కారణంగా మూసివేయవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. గత ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. ప్రతి గ్రామం, తండాకు విద్యను అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళు ‌తుందన్నారు. 'ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకుండా ఉండేందుకే మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నాం. 11 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లు ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలు పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నాం. పాఠశాల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2 వేల కోట్లతో పనులు ప్రారంభించాం. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు 'ఆచార్య జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. మిగతా 2 పేజీలో

# పింఛన్ల పెంపుపై కసరత్తు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

సామాజిక భద్రత పింఛన్ల పెంపుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రూ.4 వేల పింఛను పెంపును ఏప్రిల్ నుంచే అమలు చేస్తామని తెదేపా, జనసేనలు ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించాయి. దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామని హామీనిచ్చాయి. పింఛను జులై 1వ తేదీన అందిస్తామని తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన మేరకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 65.30 లక్షల మంది పింఛను లబ్ధిదారులున్నారు. వీరికి పింఛను నగదు చెల్లింపులకుగాను నెలకు రూ.1,939 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఏప్రిల్ నుంచే రూ.4 వేల పింఛను పెంపు అమలు చేస్తే ఒక్కొక్కరికి రూ.7 వేలు (జులై 1న ఇచ్చే పింఛను రూ.4 వేలుం ఏప్రిల్ నుంచి రూ.వెయ్యి చొప్పున రూ.3 వేలు) చొప్పున, దివ్యాంగులకు రూ.6 వేల పింఛనుకు జులై 1న పంపిణీ చేయడానికి రూ.4,400 కోట్లు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆగస్టు నుంచి అయితే నెలకు రూ.2,800 కోట్లు వ్యయం అవుతుందని లెక్కగట్టారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదించనున్నారు.

**దివ్యాంగ పింఛనుదారులు 8 లక్షల మంది**

దివ్యాంగ పింఛనుదారులు రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఉన్నారు. వీరు ప్రస్తుతం రూ.3 వేలు పింఛను తీసుకుంటున్నారు. వీరి పింఛనును రూ.6 వేలకు పెంచుతామని కూటమి నేతలు ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఇవి కాకుండా పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేల పింఛను, కిడ్నీ తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేల పింఛను అందించేందుకు ఆయా కేటగిరీల వారు ఎంతమంది ఉన్నారనే వివరాల్ని వైద్యశాఖ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు సేకరిస్తున్నారు.



**50 ఏళ్లకు వర్తింపచేస్తే ఎంత మంది వస్తారు?**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛనును అమలు చేస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఆయా సామాజిక వర్గాల్లో 50 ఏళ్లు పైబడిన వారు ఎంత మంది ఉన్నారు, ఆయా సామాజిక వర్గాల్లో 50 ఏళ్లు పైబడిన వారు ఎంత మంది ఉన్నారు,వారిలో ఇప్పటికే పింఛను పొందుతున్న వారు ఎంతమంది.. అనే వివరాలను సమీకరిస్తున్నారు. మిగతా 2 పేజీలో






## పింఛన్ల పెంపుపై కసరత్తు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

సామాజిక భద్రత పింఛన్ల పెంపుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రూ.4 వేల పింఛను పెంపును ఏప్రిల్ నుంచే అమలు చేస్తామని తెదేపా, జనసేనలు ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించాయి. దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామని హామీనిచ్చాయి. పింఛను జులై 1వ తేదీన అందిస్తామని తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన మేరకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 65.30 లక్షల మంది పింఛను లబ్ధిదారులున్నారు. వీరికి పింఛను నగదు చెల్లింపులకుగాను నెలకు రూ.1,939 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఏప్రిల్ నుంచే రూ.4 వేల పింఛను పెంపు అమలు చేస్తే ఒక్కొక్కరికి రూ.7 వేలు (జులై 1న ఇచ్చే పింఛను రూ.4 వేలుం ఏప్రిల్ నుంచి రూ.వెయ్యి చొప్పున రూ.3 వేలు) చొప్పున, దివ్యాంగులకు రూ.6 వేల పింఛనుకు జులై 1న పంపిణీ చేయడానికి రూ.4,400 కోట్లు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆగస్టు నుంచి అయితే నెలకు రూ.2,800 కోట్లు వ్యయం అవుతుందని లెక్కగట్టారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదించనున్నారు.


### దివ్యాంగ పింఛనుదారులు 8 లక్షల మంది

దివ్యాంగ పింఛనుదారులు రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఉన్నారు. వీరు ప్రస్తుతం రూ.3 వేలు పింఛను తీసుకుంటున్నారు. వీరి పింఛనును రూ.6 వేలకు పెంచుతామని కూటమి నేతలు ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఇవి కాకుండా పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేల పింఛను, కిడ్నీ తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేల పింఛను అందించేందుకు ఆయా కేటగిరీల వారు ఎంతమంది ఉన్నారనే వివరాల్ని వైద్యశాఖ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు సేకరిస్తున్నారు.

### 50 ఏళ్లకు వర్తింపచేస్తే ఎంత మంది వస్తారు?

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛనును అమలు చేస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఆయా సామాజిక వర్గాల్లో 50 ఏళ్లు పైబడిన వారు ఎంత మంది ఉన్నారు, వారిలో ఇప్పటికే పింఛను పొందుతున్న వారు ఎంతమంది.. అనే వివరాలను సమీకరిస్తున్నారు.

## గ్రహణం వీడి.. అమరావతి ధగధగలు



అక్షర విజేత తెలంగాణ స్టేట్

రాజధాని అమరావతి ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొన్నటివరకు రాత్రిళ్లు చీకటిమయంగా ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డు నేడు విద్యుత్తు వెలుగులతో కళకళలాడుతోంది. రాజధాని అమరావతి ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొన్నటివరకు రాత్రిళ్లు చీకటిమయంగా ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డు నేడు విద్యుత్తు వెలుగులతో కళకళలాడుతోంది. మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం నుంచి రాయపూడి వరకు ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డు 9 కిలోమీటర్ల మేర విద్యుత్తు స్తంభాల పునరుద్ధరణ పనులను అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. సోమవారం రాత్రి ఈ రహదారిపై విద్యుత్తు దీపాల వెలుగులు కనులవిందు చేశాయి. అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం నుంచి రాయపూడి వరకు ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డు 9 కిలోమీటర్ల మేర విద్యుత్తు స్తంభాల పునరుద్ధరణ పనులను అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. సోమవారం రాత్రి ఈ రహదారిపై విద్యుత్తు దీపాల వెలుగులు కనులవిందు చేశాయి. అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు ముమ్మరం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టబోతున్న తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖులు హాజరుకానున్నారు. కూటమిలోని తెదేపా, భాజపా, జనసేన పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, నేతలు, వారి అనుచరులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో వీఐపీల రాకపోకలకు అనువుగా ఉండేలా కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయానికి సమీప కేసరపల్లిలో ఎన్‌హెచ్-16 పక్కనే ఐటీ పార్కు ప్రాంగణం వద్ద ప్రమాణ స్వీకారోత్సవ వేదిక ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రధాన వేదిక నిర్మాణం సోమవారానికి పూర్తికాగా.. సీటింగ్ ఏర్పాట్లు, గ్యాలరీల పనులు కొనసాగుతున్నాయి. 11.18 ఎకరాల ప్రైవేటు భూమిలో ప్రధాన వేదిక సిద్ధమవుతోంది. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా పూర్తిగా పైకప్పు వేస్తున్నారు. వీఐపీలకు నాలుగు గ్యాలరీలు కేటాయించగా, మిగిలిన ప్రాంగణంలో సాధారణ ప్రజలు కూర్చునేందుకు సీటింగ్ సౌకర్యం కల్పించనున్నారు. మంగళవారం సాయంత్రానికి ప్రధాన వేదికను పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించే పనులు కూడా పూర్తి చేయనున్నారు. సభా ప్రాంగణంతో పాటు రహదారుల వద్ద పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు అమర్చారు. ఇప్పటికే ప్రాంగణం పోలీసులు, ఎన్ఎస్‌జీ ఆధీనంలో ఉంది. అడుగడుగునా తనిఖీలు చేస్తున్నారు. జనరేటర్ల తరలింపు, విశ్రాంతి గదులు, వైద్య శిబిరాల పనులు ఇప్పటికే పూర్తిచేశారు.

# ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసేయం..

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలను.. విద్యార్థులు రావట్లేదన్న కారణంగా మూసివేయవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. గత ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. ప్రతి గ్రామం, తండాకు విద్యను అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. 'ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకుండా ఉండేందుకే మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నాం. 11 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లు ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలు పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నాం. పాఠశాల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2 వేల కోట్లతో పనులు ప్రారంభించాం. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు 'ఆచార్య జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. మధ్యాహ్న భోజనం నుంచి ఏకరూప దుస్తుల వరకు ప్రతి బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను కూడా ఆ సంఘాలే చూస్తాయి. అందుకోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నాం. మోదీ, చంద్రబాబు, నేను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమే. 90 శాతం మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులూ సర్కారు బడుల్లో చదివినవారే. 'వందేమాతరం' ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా మా బాధ్యతను గుర్తు చేసింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పట్టుదలతో రాణించగలరని నిరూపించారు.

ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులతో కలిసి విజయసూచిక చూపిస్తున్న రేవంత్‌రెడ్డి. చిత్రంలో వేం నరేందర్‌రెడ్డి, రఘోత్తమ్‌రెడ్డి, డి.ప్రకాష్, బుర్రా వెంకటేశం, వీసీ సజ్జనార్, రవీందర్, శ్రీదేవసేన

### సెమీ రెసిడెన్షియల్ విధానంపై దృష్టి

ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం చిరుతిళ్లు అందించాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. పూర్తి రెసిడెన్షియల్ విధానం వల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధాలు బలహీనపడుతున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు. విద్యపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి. దీనివల్ల సమాజానికి లాభం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం వేర్వేరు జిల్లాల నుంచి హాజరైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, పతకాలు అందజేశారు. సబ్బండవర్గాలూ ప్రభుత్వ పాఠశాలలనే నమ్ముకున్నాయని, వాటిని అభివృద్ధి చేయాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ శ్రీదేవసేన, మాజీ అడ్వొకేట్ జనరల్ డి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఐఐటీ ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించాలి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నావా? అంటూ ఎగతాళిగా మాట్లాడేవారి ముందే గర్వంగా తలెత్తుకునేలా 10కి 10 జీపీఏ సాధించి చూపించాం. బడుల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తే అద్భుతాలు సాధ్యం' అని వరంగల్ జిల్లా కృష్ణ కాలనీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని భువనకృతి సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. 'ప్రైవేటు పాఠశాలల్లో ఐఐటీ, జేఈఈ ఫౌండేషన్ కోర్సులు ఐదో తరగతి నుంచే ఉన్నాయి. అలాంటి కోర్సులను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నా. మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాలు విస్తృత స్థాయిలో కల్పించాలి' అని కోరారు.

# ఆరు నూరైనా రైతు రుణమాఫీ
## పంద్రాగస్టుకు పక్కా

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర మంత్రివర్గ కూర్పు ఎలా ఉంటుందన్న దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మంత్రివర్గంలో ఏ ప్రాంతానికి, ఏయే వర్గాలకు ఎంత ప్రాధాన్యమివ్వాలి.. మిత్రపక్షాలకు కేటాయించే స్థానాలెన్ని.. సీనియర్లు, జూనియర్ల మధ్య సమతూకం ఎలా పాటించాలన్న అంశాలపై తెదేపా అధినేత చంద్రబాబు చేస్తున్న కసరత్తు దాదాపు కొలిక్కివచ్చిందని సమాచారం. మంగళవారం సాయంత్రానికి మంత్రివర్గంలోకి తీసుకునే వారికి స్వయంగా ఆయనే ఫోన్ చేసి చెప్పే అవకాశముంది. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో క్యాబినెట్‌లో చేరటం దాదాపు ఖాయమైంది. ఆయన ఒక్కరే ఉప ముఖ్యమంత్రిగా ఉండే అవకాశముంది. పవన్‌తో కలిపి మొత్తం నాలుగు మంత్రి పదవులు జనసేనకు లభించనున్నట్లు సమాచారం. భాజపా అగ్రనాయకత్వం అడిగిన మేరకు ఆ పార్టీ నుంచి ఇద్దరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది.

### ముందు నుంచే కసరత్తు

విజయంపై ధీమాతో ఉన్న చంద్రబాబు ఎన్నికల ఫలితాలు రాక ముందే మంత్రివర్గ కూర్పుపై కసరత్తు ప్రారంభించారు. ఫలితాలొచ్చాక దాన్ని మరింత ముమ్మరం చేశారు. భారీ సంఖ్యలో 164 స్థానాల్లో ఎన్డీయే అభ్యర్థులు గెలుపొందటంతో.. ఆశావహుల సంఖ్య అంచనాలకు మించి ఉంది. విజయం సాధించిన వారితో వన్ టు వన్ సమావేశమయ్యేందుకు ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు.. తొలిసారి ఏ ఒక్కరితోనూ విడిగా భేటీ కాలేదు. దీంతో మంత్రివర్గంలో స్థానం కోసం నేరుగా కలిసి విజ్ఞప్తి చేసుకునే అవకాశమే ఎవరికీ రాలేదు. కనీసం 20- 30మంది సమక్షంలోనే అందరినీ కలిశారు. కొందరు రెండేసిసార్లు వచ్చినా.. ఇతరుల సమక్షంలోనే మాట్లాడారు.

### మహిళలు, యువతకు ప్రాధాన్యం!

కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రం నుంచి ముగ్గురు చేరారు. ఇది ఎమ్మెల్యేల్లో కొందరి అవకాశాల్ని దెబ్బతీసే పరిస్థితి కనిపిస్తోంది. తాజా శాసనసభలో మహిళల సంఖ్య 21కి చేరింది. ఇది గతానికన్నా (14) యాభై శాతం ఎక్కువ. యువత కూడా అధిక సంఖ్యలోనే గెలుపొందారు. ఆ మేరకు వారికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం పెరిగే వీలుంది. మంచి ఇమేజ్ ఉన్నవారికి, రాబోయే 10-15 ఏళ్ల పాటు రాజకీయాల్లో కొనసాగే సామర్థ్యమున్న వారికి ఈసారి అధిక అవకాశాలు లభిస్తాయన్న భావన వ్యక్తమవుతోంది. ఈ పరిణామం కొందరు సీనియర్ల అవకాశాలకు గండి కొట్టొచ్చు.

### నేడు ఎన్డీయే శాసనసభాపక్ష నేత ఎన్నిక

ఎన్డీయే తరఫున ఎన్నికైన ఎమ్మెల్యేల సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ-కన్వెన్షన్‌లో నిర్వహించనున్నారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవనున్న ఈ సమావేశానికి తెదేపా, జనసేన, భాజపా తరఫున ఎన్నికైన ఎమ్మెల్యేలంతా హాజరవుతారు. శాసనసభాపక్ష నేతగా తెదేపా అధినేత చంద్రబాబును ఎన్నుకుంటూ ఏకగ్రీవ తీర్మానం చేయనున్నారు. అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి, ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
మంగళవారం జూన్ 11,2024
హైదరాబాద్

## దేవరకొండ ఎమ్మెల్యే పోలీస్ అధికారులతో సమావేశం



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తన నివాసంలో పోలీస్ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శాంతి భద్రతలను భాగంగా దొంగతనాలను అరికట్టేందుకు, గంజాయి ఇతర మత్తు మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. సాధారణ ప్రజలకి అందుబాటులో ఉండి న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ ఉన్నత అధికారులని కోరారు.

## టీజీఎస్ ఆర్టీసిలో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను శ్రమదోపిడికి గురిచేస్తున్న ఆర్టీసీ యాజమాన్యం

### ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

### నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
టీజీఎస్ ఆర్టీసిలోలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు సోమవారం రోజున ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్స్ వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తుందని అన్నారు డిమాండ్లు పరిష్కారం చేయకుంటే ఈ నెల 14 తర్వాత ఏ రోజు నుంచైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు.అలాగే కనీస వేతనం 32,000/- ,ఈఎస్ఐ,పిఎఫ్,బోనస్ తదితర సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపోలో సుమారుగా గత 15 సంవత్సరాల నుంచి ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ఆసిఫాబాద్ డిపో అభివృద్ధి చెందడంలోనూ డిపోకు లాభాలు రావడంలోనూ అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని,కానీ వీరికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడంతో మీరంతా శ్రమ దోపిడీకి గురవుతున్నారని,ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు నెలకు రూ.32,000/- ఇవ్వాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కార్మికులందరికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని.ఉద్యోగ భద్రత కల్పించాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి-సమాన వేతనం చెల్లించాలని,ప్రతి నెల 5వ తేదీ లోపు బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించాలి.కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.కార్మికులపై అధిక పని భారం మోపరాదు అధికంగా పని చేయాలని ఒత్తిడు తేవద్దు అని అన్నారు,కార్మికులందరికీ బోనస్ లేదా ఇన్సెంటి చెల్లించాలని డిమాండ్ చేశారు కార్మిక కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్య సదుపాయం కల్పించాలి కార్మిక కుటుంబ సభ్యులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించారు ప్రతి సంవత్సరం కార్మికులకు రెండు జతల బట్టలు షూస్ ఇవ్వాలి అలాగే సబ్బులు ఇవ్వాలి డ్రైవర్లపై కె ఎం పి ఎల్ తేవాలని ఒత్తిడి చేయరాదని,కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని,భారతీయ న్యాయ సంహిత చట్టం లోని సెక్షన్ 106(1)(2) లతోపాటు నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసి 2019 మోటార్ వెహికల్ యాక్ట్ ను సవరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్ ఆర్టీసీ ప్రైవేట్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయుసి ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు మధుసూదన్ ఉపాధ్యక్షుడు అయిల్లా భాస్కర్ జాయింట్ సెక్రటరీ తేజ సిహెచ్ విజయ్ కోశాధికారి సాయి కృష్ణ కార్మికులు ఆత్మకూరి సంతోష్ తిరుపతి షకీర్ రషద్ దశరథం తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్వో నూతన భవనాన్ని ఆరు నెలల్లో నిర్మిస్తాం

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..!!**

**ఎస్సీ గురుకుల పాఠశాల తిరిగి మళ్ళీ వీపనగండ్లకు తెప్పిస్తా..!!**

**అంబులెన్స్ వసతి,వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు..??**





అక్షర విజేత వీపనగండ్ల: కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించవలసిన ఉన్న వీపనగండ్ల నూతన తహసిల్దార్ కార్యాలయం భవనాన్ని ఆరు నెలల్లో నిర్మించి మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వల్లభాపురం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి తల్లి దశదినకర్మకు హాజరై అదేవిధంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్వో కార్యాలయాన్ని నిర్మించవలసిన కాంట్రాక్టర్ తిరుపతయ్యతో ఫోన్లో మాట్లాడి వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభంభించవలసిందిగా మంత్రి ఆదేశించారు. భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని కాంట్రాక్టర్ తిరుపతయ్య మంత్రి జూపల్లికి తెలియజేశారు .

ఎమ్మార్వో భవన నిర్మాణంతో పాటు 30 పడకల ఆసుపత్రికి అంబులెన్స్ వసతి అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని ఉన్నదా అధికారులను ఆదేశించడం జరిగింది. వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాల వసతుల నిమిత్తం కొత్తకోటలో నడపడం జరుగుతుంది.త్వరలోనే మన వీపనగండ్లకు గురుకుల పాఠశాలను తెచ్చే విధంగా చూస్తానని మాట ఇవ్వడం జరిగింది. బెక్కెం రోడ్డు గ్రామానికి అవసరమైన సిసి రోడ్లను నిర్మించేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డాక్టర్ బీరయ్య యాదవ్,సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,వంగల వెంకటరెడ్డి,యువ నాయకులు,కావలి మహేష్,మునికొండ గోపి,మాందాపురం రాజు,మంత్రికి విజ్ఞప్తి చేశారు. వీపనగండ్ల మండలాన్ని దత్తత తీసుకొని కొన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తే మండల ప్రజలు మీ వెంటే ఉంటారని ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి గ్రామ ప్రజలు మెజార్టీ అందించే విషయము మంత్రి జూపల్లికి గ్రామ నాయకులు వివరించారు.

## పేకాట స్థావరం పై పోలీసులు దాడి





అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట వన్ టౌన్
పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ లలితా నగర్ ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని అమ్మద గినసమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ లు వెళ్లి రైడ్ చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 24,,170/- రూపాయలు స్వాధీనం చేసుకున్నారు, సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.పేకాట ఆడిన వారి వివరాలు.ఉప్పలూరి శ్రీధర్.దొంతుల శ్రీనివాస్.రాళ్లబోయిన శ్రీనివాస్.మోటాడు అంజయ్య.అహోబిలం శ్రీధర్. పంచాంగ యాదగిరి అందరి నివాసం రాఘవేంద్ర నగర్ సిద్దిపేట పట్టణంఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### కళాశాల ప్రిన్సిపల్ పకీరా రాత్లావత్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి మైనార్టీ బాలుర గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పకీరా రాత్లావత్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం గాను ఎంపీసీ గ్రూపులో 4, బైపిసి గ్రూపులో 4 సీట్లు మొదటి సంవత్స రంలో ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందదలిచిన విద్యార్థులు జూన్ 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. మిగతా వివరాలకు 9959746436, 7331170809 ఫోన్ నంబర్ల ద్వారా సమాచార నిమిత్తం సంప్రదించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## చింతలపూడి లో ఘనంగా నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుక.



అక్షర విజేత:చింతలపూడి
నందమూరి వారసుడు నటసింహం నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు ను బాలకృష్ణ అభిమాన సంఘంమండల అధ్యక్షుడు తక్కెళ్ళ పాటి రమేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బాలక్రిష్ణ యన్ టి ఆర్ వారసుడిగా ఇటు సినీ రంగంలోనూ,అటు రాజకీయ రంగం లో నూ దూసుకుపోతున్నారు అని అన్నారు.బోడా.నాగభూషణం బాలకృష్ణ మూడవ సారి శాసనసభ్యునిగా ఘనవిజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారని అన్నారు.తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిన సందర్బంగా ఐ టిడిపి బోడా అనీష్,పల్లి శ్రీను లు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.బాలక్రిష్ణ ముందు ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని , యన్టీఆర్ నకు, తెలుగుదేశం పార్టీ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కితాబు పలికారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో నడుస్తుందని అనీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ సెక్రటరీ సొరకాయల జయరాజు, కొత్తపూడి శేషగిరిరావు, తాటి అప్పారావు, రాయప్ప ఆళ్ల రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో కాటూరి వెంకటేశ్వరరావుకు మూడు చక్రాల సైకిల్ అందజేత.



అక్షర విజేత: చింతలపూడి.
ఏలూరు జిల్లా చింతలపూడిలో సినీ నటుడు నందమూరి వారసుడు, నట సింహం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు తక్కెళ్ళ పార్టీ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిప్రీయన్ పేటకు చెందిన మాజీ తెలుగుదేశం ఎంపీటీసీ కాటూరి వెంకటేశ్వరరావు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉండగా బొప్పన రాధమ్మ ట్రస్ట్ ద్వారా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి శ్రీను సహకారంతో 159 వ మూడు చక్రాల సైకిల్ ను ఫ్యాన్స్ అసోసియేషన్ వారు అందజేశారు. ఈ సైకిల్ ను అందజేయటంలో సహకరించిన జ్ఞానేషు, హెచ్ యోహాను, రాయప్పల సేవలు అభినందనీయమని రమేష్ అన్నారు. ఈ సైకిల్ బహుకరణ పట్ల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.
ఎంతోమంది అంగవైకల్యంతో నడవలేని స్థితిలో ఉన్నవారికి ఈ మూడు చక్రాల సైకిల్ ఇవ్వటం ద్వారా బొప్పన రాధమ్మ బహు దైర్యం గొప్పదని ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, ఐ టి డి పి అధ్యక్షుడు బోడ అనీష్ శ్లాఘించారు. కాటూరి వెంకటేశ్వరరావు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని అలాంటి వ్యక్తిని అనారోగ్యంతో ఇలా చూడటం బాధాకరం అని శ్రీను, అనీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడభూషణం,కొత్త పూడి శేషగిరిరావు, నందిపం నాగేశ్వరరావు, ఎర్ర జ్ఞానేషు, తాటి అప్పారావు, తిరుమల రామారావు, సేపూరి రమణ, కోటమర్తి రవి, సొరకాయల జయరాజు, వేల్పుల ప్రవీణ్ మొదలగు వారు పాల్గొన్నారు

## ఈనెల 11న ఈస్గామ్ ఆలయ వార్షికోత్సవం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఈస్గామ్ శివమల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఈ నెల 11న నిర్వహించనున్నట్టు ఈఓ వేణుగోపాల్ గుప్త సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేద పండితుడు ముద్దు నరహరిశర్మ, అర్చకులు సంతోష్ శర్మల ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవతో ఉత్సవం ప్రారంభమవుతుందన్నారు. గణపతి పూజ పుణ్య ప్రవచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

## నీళ్లు విడుదల చేయాలని ఈఎంసి అధికారులతో మాట్లాడిన గద్వాల ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల బ్యూరో:
ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు రావడంతో నారాయణపురం ఆల్మట్టి డ్యామ్ పూర్తిగా నిండిపోవడం జరిగింది. నెట్టెంపాడు ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు నీళ్లు రావడంతో నెట్టెంపాడు లిఫ్ట్ -1 ద్వారా నీటిని విడుదల చేయాలని ఈఎంసి నీటిపారుదల అధికారితో గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నుండి ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోన్ లో మాట్లాడడం జరిగింది. రైతులకు పంట పొలాలకు వరి నార్లు వేసుకొనె సమయం ఐనందున రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువులు, కాలువలకు నీళ్లు నింపే విధంగా కృషి చేయాలని కోరారు

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 14 ఫిర్యాదులు వచ్చాయి వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీసులో సాధారణ సమావేశం



అక్షర విజేత సిద్దిపేట
మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ సాధారణ సమావేశం మంజుల రాజనర్సు చైర్ పర్సన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడినది. ఇందులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జంగిటి కనకరాజు , మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అలాగే మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిల్ నందు అభివృద్ధి పనులకు సంబంధించిన 30 అంశాలను ప్రవేశ పెట్టడం జరిగింది. అట్టి అంశాలను అందరు సభ్యులు ఆమోదం తెలపడం జరిగింది, అలాగే కొందరు సభ్యులు వారి వార్డులలో గల సమస్యలను అధ్యక్షత వహించిన చైర్పర్సన్ విన్నవించడం జరిగింది. దానికి చైర్పర్సన్ సానుకూలంగా స్పందించి వారి సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలపడం జరిగింది.

# పెండింగ్ లో ఉన్న వివిధ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న వివిధ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి లో భాగంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి ప్రజల నుండి ( 96 ) దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... వివిధ శాఖల్లో జరుగుతున్న పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ నెల 12 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్ లు అందించాలని అధికారులకు సూచించారు. పాఠశాలల మరమ్మతుల నిమిత్తం జిల్లాలో 50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. బడిబాటలో భాగంగా పెద్ద మొత్తంలో బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో మహిళా సంఘాలు భాగస్వాములు అయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మంచినీరు, పారిశుధ్యం పై సమీక్షలు నిర్వహించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**అటెండెన్స్ యాప్ లో హాజరు తప్పనిసరి**

ప్రభుత్వ ఉద్యోగులందరూ అటెండెన్స్ యాప్ లో తమ హాజరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన తెలిపారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**

జిల్లాలో ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎరువులు విత్తనాలను ప్రభుత్వ నిర్దేశించిన ధరకు మాత్రమే విక్రయించేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సీజన్ లో ఎలాంటి పంటలు వేసుకోవాలి అని దానిపై ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

**సీఎంఆర్ పై దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్**

జిల్లాలో మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సిఎంఆర్ ( మిల్లు పట్టిన బియ్యం ) వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లర్ల సామర్థ్యాన్ని బట్టి సీఎంఆర్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి: అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదా అత్యవసరమైన పనులు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కు సమాచారమిచ్చి అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు. సమాచారం లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయిన అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక మరియు ట్రాక్టర్లను, పట్టుకున్న సిద్దిపేట పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
సోమవారం రోజు తెల్లవారుజామున నంగునూరు నుండి సిద్దిపేటకు బైరి నరేష్, ఆపిసా సాయి, ఇద్దరినివాసం అక్కనపల్లి గ్రామం, మండలం నంగునూరు. రెండు టాక్టర్ల నెంబర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి మిట్టపల్లి గ్రామ శివారులో పట్టుకున్నారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలన్న కలెక్టర్ ఎం.మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట
రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ మరియు రైల్వే శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మనోహరాబాద్- కొత్తపల్లి రైల్వే నిర్మాణంలో భాగంగా చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో పెండింగ్లో ఉన్న భూసేకరణ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నకోడూరు మండలం లోని పెద్ద కోడూరు, చిన్నకోడూరు, మాచాపూర్, గంగాపూర్, విఠలాపూర్ గ్రామాలు మరియు నారాయణరావుపేట మండలంలోని గుర్రాలగొంది, జక్కాపూర్ గ్రామాలలో మొత్తం 25 ఎకరాల 30 గుంటల భూమి ఇంకా రైల్వే నిర్మాణానికి సేకరించాల్సి ఉన్నందున ఆయా మండలాల తాసిల్దార్లు మరియు సిద్దిపేట ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధచూపి త్వరగా భూసేకరణ చేసి రైల్వే అధికారులకు రైల్వే నిర్మాణం కోసం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్ధన్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట, చిన్నకోడూరు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను ప్రారంభించాలి....

### నూతన బిల్డింగ్ లోనే ఈ విద్యా సంవత్సరం ప్రారంభించాలి....




అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
మరికల్ : నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న కస్తూర్బా గురుకుల పాఠశాలను ఈ విద్యాసంవత్సరానికి గాను ప్రారంభం అయ్యేలా చూడాలని మరికల్ మండల బిజెపి నాయకులు గొల్ల రాజేష్ యాదవ్, అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ (కేజీబీవీ) కస్తూర్బా విద్యాలయన్ని గత 3 సంవత్సరాల నుండి ఇక్కడ మరికల్ మండలంలో సొంత భవనం లేకపోవడంతో, ధన్వాడ మండలం కేజీబీవీ కస్తూర్బాలో నిర్వహిస్తున్నారు, అక్కడ క్లాస్, హాస్టల్, వంట మొత్తం 5 రూములల్లో 200 మంది విద్యార్థులతో నడుపుతున్నారు, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మరియు ఒకే ఆవరణలో రెండు కేజీబీవీ హాస్టల్స్ ఉండడంతో ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారూ, కావున ఇప్పుడు మరికల్ మండల కేంద్రంలోని పసుపుల గ్రామం దగ్గర నూతన కస్తూర్బా భవన నిర్మాణం పూర్తి స్థాయిలో కంప్లీట్ అయింది, కావున నారాయణపేట ఎమ్మెల్యే, మరియు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని, ఈ విద్య సంవత్సరం నుండి ఇక్కడే మరికల్ మండలంలోని పసుపుల దగ్గరా ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మరికల్ మండల బీజేపీ నాయకుల తరుపున తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో మరికల్ మండల బీజేపీ నాయకులు వెంకటేష్, మండల నాయకులు నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



విజేత

మంగళవారం జూన్ 11,2024



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## అత్యుత్తమ విద్యనందించడమే సంకల్ప్ విద్యాపీఠం ముఖ్య ఉద్దేశం

**-అనుభవం, అంకిత భావం, వైజ్ఞానికతత్వంగల ఉపాధ్యాయులచే విద్యా బోధన**

**-జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయడమే లక్ష్యం**

**-విలువలతో కూడిన సంస్కారవంతమైన విద్యనందిస్తాం**

**-సంకల్ప్ విద్యాపీఠం డైరెక్టర్ ఎం ధనశెట్టి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అత్యుత్తమ విద్యనందించడమే సంకల్ప్ విద్యాపీఠం ముఖ్య ఉద్దేశమని సంకల్ప్ విద్యాపీఠం డైరెక్టర్ ఎం ధనశెట్టి అన్నారు. సోమవారం సంకల్ప్ విద్యాపీఠం పాఠశాల డైరెక్టర్ ఎం ధనశెట్టి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి బి బాలయ్య తో మాట్లాడుతూ,2023-24 సంవత్సరంలో మా పాఠశాలలో 330మంది విద్యార్థులు ఉన్నారని ఆయన అన్నారు. 2024 పాలీసెట్ పరీక్షలో సంకల్ప్ విద్యాపీఠం నుండి జిల్లా ప్రథమ స్థాయి ర్యాంకు ఎం చైత్ర రెడ్డి సాధించడం మాకు గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. మనిషి మహర్షిగా మారాలంటే తపస్సు కావాలని, అది ఒత్తిడితో గాక, స్వచ్ఛందంగా రావాలని అన్నారు. అందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తూ, శ్రద్ధాసక్తులను కూడగడుతూ, సర్వాంగీణ వికాసంతో పాటు సర్వోత్తమ శక్తి యుక్తులను పెంపొందించేందుకు అనుభవం, అంకిత భావం, వైజ్ఞానిక తత్వం గల ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తిరుగులేని భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. మొక్కై వంగనిదే మానైవంగ దన్న సత్యాన్నెరిగి చిన్న తరగతి నుండే అనుకున్న లక్ష్యానికి అవసరమైన సర్వశక్తులను సంపాదించేందుకు సంకల్ప్ విద్యాపీఠం సమాయత్తం చేస్తున్నదని అన్నారు. ఐఐటి, జేఈఈ, నీట్, ఎంసెట్, ఒలంపియాడ్, ఎన్ టి ఎస్ ఈ, ఏ ఎం టి ఐ, ఐ ఎన్ ఓ, ఎస్ ఓ ఎఫ్ లాంటి జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయడమే కాకుండా, వారికి నైతిక విలువలతో కూడిన సంస్కారవంతమైన విద్యనందించడమే సంకల్ప్ విద్యాపీఠం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో అందించే నాణ్యమైన విద్యను సంకల్ప్ విద్యాపీఠం అందిస్తుందని అన్నారు. సంకల్ప్ విద్యాపీఠం శాఖలు వికారాబాద్ జిల్లా కేంద్రంలోనే కాకుండా పరిగి పట్టణంలో కూడా ఉందని అన్నారు. పదవ తరగతి పరీక్షలో సంకల్ప్ విద్యాపీఠం నుండి 6గురు 10/10 జిపిఏ సాధించారని, 98 శాతం పాస్ అయ్యారని అన్నారు. సంకల్ప్ విద్యాపీఠంలో చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలన్నదే మా ముఖ్య ఉద్దేశం అని సంకల్ప్ విద్యాపీఠం డైరెక్టర్ ఎం ధనశెట్టి అన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పట్టణ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి ఎం ధర్మయ్య సోమవారం తెలిపారు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు అనాధ పిల్లలు డ్రాప్ అవుట్స్, బాల కార్మికులు బీపీఎల్ విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోగలరని కోరారు. వీరికి ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలతో కూడిన హాస్టల్ వసతి సౌకర్యం కలదన్నారు ఇతర వివరాలకు 9494306758ను సంప్రదించగలరు

## సమృద్ధ జీవన్ లో పొదుపు చేసిన ప్రజలకు అండగ లిక్విడెటర్ నియామకం

**-ఎవన్న అభ్యంతరాలు ఉంటె లిక్విడేటర్‌ను సంప్రదించవచ్చు**

**-సొసైటీ ఆర్థిక వ్యవహారాల పై చర్యలు తీసుకునే అధికారం లిక్విడేటర్‌కు ఉంది**

**-మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ 2002 సెక్షన్‌ల ప్రకారం లిక్విడటర్ నియామకం**

**-2016 లోనే లిక్విడటర్ ని నీయమించిన మహారాష్ట ప్రభుత్వం**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:





సమృద్ధ జీవన్ మల్టీ స్టేట్ మల్టీ పర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ లొ పొదుపు చేసిన ప్రజలు ఎవ్వరు భయ పడాల్సిన అవసరం లేదని మహా రాష్ట్ర ప్రభుత్వం 2016 లోనే లిక్విడటర్ నియమించిందని లిక్విడటర్ తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థ నుండి పొదుపు చేసిన సొమ్మును తిరిగి రాబట్టుటకు లిక్విడెటర్ ని ఏర్పాటు చేసిందని తెలిసిందని చెప్పారు. పూణేలోని రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీ యొక్క 18.04.2016 నాటి ఉత్తర్వు ప్రకారం పబ్లిక్ నోటీస్ ఇచ్చిందని తెలిపారు. మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ 2002 యొక్క సంబంధిత సెక్షన్‌ల ప్రకారం, శ్రీ ఆనంద్ కటకే, డిప్యూటీ రిజిస్ట్రార్, ఓ/ఓ ఆఫ్ కో ఆపరేషన్ కమీషనర్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, మహారాష్ట్ర ప్రభుత్వం పూణే 411001, కొత్తగా నియమించబడ్డారని ఉత్తర్వుల ద్వారా తెలిసింది. సమృద్ధ జీవన్ మల్టీ స్టేట్ మల్టీ పర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్ 17.09.2020 నుండి అమలులోకి వస్తుందని తెలిసింది. సొసైటీ యొక్క అన్ని ఆస్తులు బాధ్యతను స్వీకరించడానికి సొసైటీ వ్యవహారాలను మూసివేయడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయడానికి లిక్విడేటర్‌కు అధికారం ఉంది. ఇందులో సొసైటీ యొక్క ఆస్తుల సేకరణ మరియు రియలైజేషన్, దాని అప్పుల విడుదల మరియు సొసైటీ బైలాలు వర్తించే చట్టాలకు అనుగుణంగా నిధుల పంపిణీ ఉంటుందని చెప్పారు. సమృద్ధ జీవన్ మల్టీ స్టేట్ మల్టీ పర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు మరియు రుణదాతలు సొసైటీకి వ్యతిరేకంగా ఏవైనా క్లెయిమ్‌లను, సపోర్టింగ్ డాక్యుమెంటేషన్‌తో పాటు, పూణేలోని 4 వ అంతస్తులోని ల్యాండ్‌మార్క్ బిల్డింగ్ షిరోల్ రోడ్‌లోని తమ కార్యాలయానికి సమర్పించవలసిందిగా లిక్విడటర్ ప్రజలను కోరారు. మరింత సమాచారం కోసం, సభ్యులు రుణదాతలు సాధారణ పని గంటలలో లిక్విడేటర్‌ను సంప్రదించవచ్చని లిక్విడటర్ మీడియాకి తెలిపారు.

## చంద్రబాబు సంకల్ప బలంతోనే అమరావతికి మంచిరోజులు: ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట



చంద్రబాబు సంకల్పబలంతోనే అమరావతికి తిరిగి మంచిరోజులు వచ్చాయని, ఆంధ్రప్రజలు అందరి కలల రాజధాని నిర్మాణం అతిత్వరలోనే పూర్తవుతుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అమరావతి పూర్వవైభవం దిశగా ప్రస్తుతం మొదలైన పనులు రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో పట్టాలెక్కనున్నాయని ఆయన స్పష్టం చేశారు. నవ నగరాలతో నాడు రైతులకు చంద్రబాబు సీఆర్డీఏ తరపున ఏం వాగ్దానం చేశారో అంతకు మించిన స్థాయిలో అమరావతి 2.0ను సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. కూటమి ఘనవిజయం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార ఏర్పాట్లు నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో పనుల్లో కదలిక సందర్భంగా ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు ప్రత్తిపాటి. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, మండలాలలోని 29 గ్రామల పరిధిలో 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎక్కడ ఏం నిర్మించాలనేది సీఆర్డీఏ బృహత్ ప్రణాళికలో స్పష్టంగా ఉందన్న ఆయన... వాటన్నింటి పూర్తితో దేశంలో అతి పెద్ద మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీగా సీఆర్డీఏ సరికొత్త చరిత్రను లిఖించబోతుందన్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని మించిన అవకాశాల స్వర్గంగా అమరావతి సిద్ధం కానుందన్నారు. ఇదే విషయాన్ని ప్రతిష్టాత్మక ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ మాగజీన్‌లోనూ ప్రస్తావించారని, ప్రపంచం లోనే అత్యంత ఉత్తమమైన 6 భవిష్యత్ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలవబోతుందని అందు లో పేర్కొన్నారన్నారు. అయిదేళ్ల వైకాపా, జగన్ గ్రహణం తర్వాత ఇవాళ రాజధాని ప్రాంతం ఆ కలలన్నింటికీ కొత్తరెక్కలు వచ్చాయంటే అందుకు కారణం చంద్రబాబే అన్నారు ప్రత్తిపాటి. మహోద్యమంగా సాగిన అమరావతి రైతుల ఉద్యమంలో కూడా వారంతా జగన్ పోవాలి, తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాజధాని పూర్తవుతుందని వేయి దేవుళ్లను మొక్కారన్నారు. వారి ప్రార్థనలు, అమరావతి శంకుస్థాపన సందర్భంగా చంద్రబాబు తీసుకున్న సంకల్పబలంతోనే ఈరోజు అమరావతి మళ్లీ సగౌరవంగా నిలబడబోతోందని ఆనం దం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

**వ్యవసాయ అధికారి. రాజ్ నారాయణ**





అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామయంపేట మండలం వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే మరియు ఉత్తమ వ్యవసాయ పద్ధతులు పాటించినటువంటి రైతుల అనుభవాలతో కూడిన ఈ కార్యక్రమం రైతు వేదిక రామాయంపేట నందు ప్రతి మంగళవారం నిర్వహించబడుతుంది రేపు అనగా మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా అధిక సాంద్రత పద్ధతి విభాగంలో ప్రత్తి పంట వేయడం, సాంకేతిక అంశాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం తదుపరి అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి పంట వేసినటువంటి రైతు అనుభవాలను పంచుకోవడంతోపాటుగా సేంద్రీయ పద్ధతి ద్వారా వివిధ పంటలను సాగు చేస్తున్నటువంటి రైతు అనుభవాలను ఈ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 9 గంటలకు రైతు వేదిక రామాయంపేట నందు నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణిని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం నుంచి మళ్ళీ పునరుద్ధరింపజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోమారంలో సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 2002-2003 బ్యాచ్!!






అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002 –బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు గోమారంలోని ఓ వేడుక మందిరంలో పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉస్తావంగా ఆడి పాడారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు జగన్నాథం సార్, రాఘవులు సార్, శివకుమార్ సార్, లక్ష్మీనారాయణ, ఇంద్ర మేడం లను ఘనంగా విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కందికొండ అశోక్, వెంకటేష్, జనార్దన్ రెడ్డి , ఆంజనేయులు, భాస్కర్ ,శ్రీనివాస్, సురేందర్ యాదవ్,కలీం, నాగరాణి, అనిత,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నుంచి అక్రమంగా వసుళ్ళకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్
నగరంలోని టిటిసి (టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్) శిక్షణలో కొందరు అధ్యాపకులు శిక్షణకు జిల్లాతో పాటు చుట్టుపక్కల ఇతర జిల్లా నుంచి అనేకమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఇలా శిక్షణ పొందుతున్న విద్యార్థుల దగ్గర నుంచి రకరకాల కారణాల పేరుతో విద్యార్థుల నుంచి డబ్బుల వసూళ్లకు పాల్పడటం జరుగుతుందని, దీనిపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకొవాలని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ఈ సంవత్సరమే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా వినిపిస్తూనే ఉన్నాయి. కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం, ఈ విషయాలపై లోతైన స్థాయిలో విచారణ చేయకుండా, అక్రమాలకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరతనట్టుగా వ్యవహరిస్తూ, ఈ విషయాన్ని చూసి చూడనట్టుగా ఉంటున్నారని ఆమె అన్నారు. అనేక సంవత్సరాలుగా ఆరోపణలు వస్తున్నప్పటికీ, విద్యాశాఖ అధికారులు మాత్రం ఎందుకు ఈ విషయంలో స్పందించడంలేదో లేక జిల్లా విద్యాశాఖ అధికారులకు కూడా ఇక్కడ నుండి ముడుపులు అందుతున్నాయో తెలియడం లేదన్నారు. అందుకే వారు ఇంత జరుగుతున్న అందులో కొంతమంది వ్యక్తులకు మాత్రమే శిక్షణకు సంబంధించి కేటాయింపులు చేస్తున్నారని, దీనిపై జిల్లా కలెక్టర్ ఒక విచారణ కమిటీని వేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# జిల్లాలో శిశుమరణాలు సంభావించకుండ విధులు నిర్వహించాలన్నారు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట
జిల్లాలో శిశుమరణాలు సంభావించకుండ అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మీటింగ్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలో లో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంభవించిన పిల్లల మరణాల కారణాలను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ రాణి వివరించగా మరియు జిల్లా ఆసుపత్రిలోని పీడియాట్రీషియన్స్, గైనకాలజిస్ట్, చిన్న (పిల్లల వైద్యుల) ద్వారా మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా పూర్తి వివరాలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచి వైద్య సౌకర్యాలు ఉన్న ఈ జిల్లాలో జనవరి 2024 జనవరి నుండి 2024 మార్చి వరకు 3 నెలలలో సుమారు 33 మంది శిశు మరణాలు సంభవించడం పై జిల్లా కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేసి ఇక నుండి జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి అంకితభావంతో విధులు నిర్వహించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీ నమోదు సమయంలో పోషకాహారం గురించి, బిడ్డ పెరుగుదల గురించి, ఐఎఫ్ఏ టాబ్లెట్లు వేసుకోవడం దగ్గర్నుండి ప్రతినెల పరీక్షలు నిర్వహించు కునేందుకు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణి స్త్రీకి అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీ నమోదు దగ్గర నుంచి ప్రసవం అయ్యేంతవరకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, గర్భిణి స్త్రీ ల మరియు ప్రసవించిన ఆస్పత్రిలోని గైనకాలజిస్టులు పీడియాటిషన్స్' డిస్చార్జ్'అయ్యేంతవరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వైద్య అధికారులు ఆరోగ్య సిబ్బంది తల్లుల ఇండ్లకు వెళ్లి వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని, అవసరమైతే పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీ గా ఉన్నప్పుడు రక్తహీనత, షుగరు, బిపి, తరచుగా అబార్షన్ లు కావడం వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలుపుతూ, ప్రసవం అనంతరం, పుట్టిన బిడ్డ పాలు తాగుకోవడం, నీరసంగా ఉండడం , గ్రోత్ చాట్ ప్రకారం బరువు తగ్గిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఎక్కువగా శ్వాస తీసుకోవడం నిమోనియా, తరచుగా దగ్గు రావడం, బిడ్డ తరచుగా ఏడ్వడం జ్వరము ,విరోచనాలు పాలు తాకపోవడం ఈ లక్షణాల కొరకు 42 రోజుల మధ్య ఆరు గృహ సందర్శనలకు వెళ్లినప్పుడు మరియు బిడ్డ వయసు సంవత్సరం వచ్చే వరకు తప్పనిసరిగా వైద్యులు సిబ్బంది సందర్శించాలని ఆదేశించారు. తద్వారా శిశు మరణాలను పూర్తిగా తగ్గించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ పీవో సి హెచ్ ఐ డాక్టర్ విజయ రాణి, జిల్లా ఆసుపత్రి పీడియాటిషన్ డాక్టర్ వేణు, డాక్టర్ అంజలి గైనకాలజిస్ట్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ శ్రీదేవి డాక్టర్ వి వి,రావు ఐ ఏ పి డాక్టర్ రజిని, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆయన ఛాంబర్ లో సోమవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షిస్తూ, సూచనలు చేశారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవధను నిషేధించినందున ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవధ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాటాపూర్, సాలూర, పొతంగల్, ఖండ్ గావ్, యంచ, పోచంపాడ్, కమ్మరపల్లి, ఇందల్వాయి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిబంధలు విరుద్ధంగా వివిధ వాహనాలలో పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులకు స్థానికంగానే షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో గోశాల నిర్వాహకుల సహకారం తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధలు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఎక్కడబడితే అక్కడ పశువులను వధించకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, రాజేశ్వర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగన్నాథ చారి, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ ఏ.ఓ సిద్ధిరాములు, నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ సాజిద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో చింతకింది రాములు మృతి

## రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వికారాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి వార్డులో చింతకింది రాములు గుండెపోటుతో మరణించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్క యాదగిరి చింతకింది రాములు మరణవార్త తెలుసుకొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బక్క యాదగిరి మాట్లాడుతూ,చింతకింది రాములు మంచి మనిషి అని, రేక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని అన్నారు. కష్టపడే తత్వం ఉన్న చింతకింది రాములు మరణం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగలి శేఖర్, జహంగీర్, దొడ్ల మధు, బక్క మధు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి స్థానంలో ఉన్న సిమెంట్ దిమ్మెలను తొలగించి సర్వీసు రోడ్డును పొడిగించండి.. మాదాసు భాను ప్రసాద్, కన్వీనర్, ప్రజా మ్యానిఫెస్టో కమిటీ..



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణం అడ్డరోడ్డు సెంటర్ లోని కళ్యాణి హెూటల్ ఎదురుగా నేషనల్ హైవేపై గతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉండేది. ప్రజలు ఉపయోగించక పోవడము, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రభుత్వము తొలగించింది. అయితే తొలగించిన ప్రదేశము లోని రోడ్డుపక్కనున్న సిమెంట్ దిమ్మలను తొలగించలేదు, మరియు ఆ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు నిర్మించలేదు. అది నాలుగు రోడ్ల కూడలికి సమీపాన ఉండడంవలన ట్రాఫిక్ సమయంలో ప్రయాణీకులకు చాలా అసౌకర్యంగా ఉన్నది. కావున, హైవేకి ఇరువైపుల సుమారు వంద అడుగుల పొడవు ఉండే సర్వస్ రోడ్డు నిర్మించాల్సిందిగా ప్రజా మ్యానిఫెస్టో కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. అలాగే, ఏ.ఎమ్.జీ. నుండి గణపవరం వైపు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయలేదు. నాదెండ్ల, గణపవరం వైపు నుండి డొంక రోడ్డులో నుండి పేట వైపు వచ్చే వాహనదారులు అపసవ్య దిశలో రావలసి వస్తుంది. అక్కడ కాలువకు మెయిన్ రోడ్డుకు మధ్యలో బోర్డులు, వాహనాలు, కర్రలు మొదలగునవి ఉండుట వలన వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. యాక్సిడెంట్స్ కూడా జరుగు తున్నాయి. కావున, అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కంద భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు..








## మియాపూర్ గ్రామంలో ఘనంగా చెన్నిపాడు బీరప్పపుట్టల ఎల్లమ్మ ఉత్సవాలు





అక్షరవిజేత చిన్నంబావి

చిన్నంబావి మండల పరిధిలోనీ మియాపూర్ గ్రామంలో గోపాల,ఓడే వంశస్థుల ఆధ్వర్యంలో వారి ఆరాధ్య దైవం చెన్నుపాడు బీరప్ప,చెన్నుపాడు పుట్టల ఎల్లమ్మ దేవతల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.మియాపూర్ గ్రామంలో బీరప్ప,ఎల్లమ్మ ఉత్సవాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకొని బండారుతో మొక్కలు చెల్లించుకుని అనంతరం పొట్టేలను బలి ఇచ్చి తమ వంశాభివృద్ధి చెందాలని ముక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో బంధుమిత్రులు,ఆడపడుచులు వేలాదిమందిగా బీరప్పను దర్శించుకుని ఘనంగా పండగను నిర్వహించారు.వారు మాట్లాడుతూ ప్రతి 9 సంవత్సరాలకు ఒకసారి ఉత్సవాలు నిర్వహిస్తారని అందులో భాగంగా సోమవారం నిర్వహించిన ఉత్సవాలు తమకు అభివృద్ధిని ఆకాంక్షించే విధంగా మొక్కుకోవడం జరిగిందని వారన్నారు.కార్యక్రమంలో గోపాల,ఓడే వంశస్థులు గోపాల మల్లయ్య,గోపాల దేవేంద్రం,గోపాల తరుణ్,ఓడే ఆంజనేయులు,ఓడే బీరయ్య,ఓడే పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిని ఆశీర్వదించిన.. మేకల



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని కాచవరం గ్రామానికి చెందిన కె హనుమంతరావు వెంకటరమణ దంపతుల కుమార్తె నవ్య శ్రీ ఓనీల వేడుకలను సోమవారం బంధుమిత్రుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ వారి సతీమణి కోటేశ్వరి వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శు భాశీస్సులు అందజేశారు.వీరితోపాటు కంటూ కృష్ణ, కంటు దుర్గ, చిన్నస్వామి, వెంకట్రావు తదితరులు పాల్గొని చిరంజీవి నవ్య శ్రీనీ దీవించారు

## లోప పోషణ గుర్తించుటకు గ్రోత్ మానిటరింగ్.



అక్షర విజేత,కొండమల్లేపల్లి.

పిడి గారి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి లోని అన్ని అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు పోషకాహార లోపం వలన పిల్లలు బరువు తక్కువగా ఉండడం, హైట్ తక్కువగా ఉండడం వీటిపై ప్రభుత్వం చిన్నపిల్లలకు అంగన్వాడీ స్కూల్ ల ద్వారా పోషకాహారాలు అధికంగా అందించి వారి హైట్ కు తగ్గ బరువు ఉండేటట్టు పిల్లలు బలహీన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు మంచి ఆహారం అందించడం కోసం పిల్లలను అంగన్వాడి స్కూల్ లలో వారి హైట్ వెయిట్ కొలమానము చేసి వారి పేర్లను నమోదు చేసుకుని పిల్లలకు మంచి పోషకాహారము అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు తల్లులు, అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పర్తి రాధా, ఏ వరలక్ష్మి, ఎం సుజాత, ఎన్ జయంతి, ఎస్ మేరీ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తున్న అధికారులు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో రిటైర్మెంట్ అయిన వారు ఆయా ప్రభుత్వ శాఖలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగుతున్నారు అలాంటి వారిని తొలగించాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది అయితే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో కొన్ని గురుకులాలలో రిటైర్మెంట్ అయిన వారు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గా కొనసాగుతున్నారు ముఖ్యంగా జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలలో కాగజ్ నగర్ బ్లాక్ 1బ్లాక్ 2 లో రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు కొనసాగుతున్నారు ఇటి విషయంపై గతంలో ఎన్నో సందర్భంలో డివైఎఫ్ఐ గా ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని కలెక్టర్ వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ అట్టి విషయంపై స్పందించి జిల్లా కలెక్టర్ మైనారిటీ గురుకుల రాష్ట్ర కార్యదర్శికి లేఖ రాసిన స్పందన లేకుండా పోయింది, తిరిగి పాఠశాల ప్రారంభమైనప్పటికీ ఆ యొక్క అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడంలో మైనార్టీ గురుకుల కార్యదర్శి పూర్తిగా బాధ్యత రహితంగా పనిచేస్తున్నారు వారిని తొలగించడం లేదు గత ఫిబ్రవరి నెలలో రెగ్యులర్ వాళ్ళని కేటాయించాలని నోట్ అప్రూవల్ జిల్లా కలెక్టర్ ఇచ్చిన దాన్ని పూర్తిగా ధిక్కరిస్తున్నారు అటు ప్రభుత్వ మాట ఇటు జిల్లా కలెక్టర్ మాట పూర్తిగా ధిక్కరిస్తున్నారు వెంటనే మైనారిటీ కమిషనర్ మరియు సెక్రెటరీ స్పందించి రిటైర్మెంట్ అయిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించి రెగ్యులర్ వాళ్ళకి పోస్టింగ్ ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో విద్యార్థులు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కొర్రంగి మలాశ్రీ కెవిపిఎస్ నాయకులు రామయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎం.ఎల్.హెచ్.పీ లకు నియామక పత్రాలు అందజేత



అక్షర విజేత, నిజామాబాద్ సిటి

: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, హెల్త్ వెల్నెస్ సెంటర్స్ లలో ఖాళీలను ఎం.ఎల్.హెచ్.పి ల ద్వారా నియామకం చేయడంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఎం.ఎల్.హెచ్.పీలు 46 మంది అభ్యర్థులకు పోస్టింగులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటీవల ఎన్నికల కోడ్ కారణంగా నియామక పత్రాలు అందజేయడంలో ఆలస్యమైనందున, ఎన్నికల కోడ్ ముగిసినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం అర్హులందరికీ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో కీలకంగా వ్యవహరిస్తూ గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించాలని, ప్రజల జీవన శైలిని మార్చుట%శీ%లో భాగస్వాములు కావాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని ఆయన కోరారు. అదేవిధంగా విధి నిర్వహణలో నిర్వహించాల్సిన ఉద్యోగ బాధ్యతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో చందర్, డాక్టర్ వెంకటేష్, సూపరింటెంట్ వినయ్ కుమార్, డి.హెచ్.ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ఫారానా పాల్గొన్నారు.

## తణుకు పట్టణంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో అభినంధన కార్యక్రమం....





లిఅక్షరవిజేత,భీమవరం:

మూడోసారి ప్రధానమంత్రి గా ప్రమాణస్వీకారం చేస్తున్న నరేంద్ర మోడీ కి శు భాకాంక్షలు తెలుపుతూ. తణుకు పట్టణం లో బిజెపి జిల్లా ప్రధాన కార్య దర్శి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో తణుకు పట్టణంలో స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబో తున్న భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సామాన్య కార్యకర్తగా ఎదిగి కేంద్ర మంత్రిగా కేవలం బిజెపి పార్టీ తోనే సాధ్యమని ప్రధాన మంత్రి మోడీ నిరోపిం చారనీ వెంకట్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు కిరణమై తణుకు పట్టణ అధ్యక్షులు అవినాష్ కాంత్ ఉపాధ్యక్షులు రాసా బత్తుల అను కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు. కర్రసు ప్రసాద్,(అన్నదాత) సాయిరాం బడేటి, కసిరెడ్డి మణిదీప్,బలుసు గణేష్,మారిశెట్టి అజయ్ ఎగేపల్లి రవికుమార్, గంట లక్ష్మి, మల్లిక, సుజాత, తధితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు పత్రికా



అక్షర విజేత చిలకలూరిపేట

ప్రపంచానికిమార్గదర్శి, అక్షర భీష్ముడు,జీవితాంతం ప్రజల పక్షాన అక్షరాన్ని ఆయుధంగా నిలిపి,ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన స్వర్గీయ రామోజీరావు కి సంతాపాన్ని తెలియజేయు కార్యక్రమమునిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించటం జరిగింది.ఈ సంధర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రామోజీరావు మరణం చాలా బాధాకరం,ఆయన మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నాం అని, సమాజహితం కోసమే అనునిత్యం కష్టపడ్డారు, తెలుగుజాతి కోసం అహర్నిశలు పనిచేశారు, రామోజీరావు ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ. చిత్రపరిశ్రమకు కూడా ఎనలేని సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. తాను నమ్మిన ధర్మం ప్రకారం తాను పనిచేస్తానని, ఎటువంటి ప్రలోభాలకు లొంగనని స్పష్టంగా చెప్పేవారు. రామోజీరావు నిర్మించిన వ్యవస్థలు శాశ్వతం అని, వారు మన మధ్య లేకపోయినా, వారి సేవలు అజరామరంగా నిలుస్తాయని తెలిపారు.రామోజీ రావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని నాయకులు తెలియపరచడమైనది.

## వర్షాకాలం సమీపిస్తుంది అందరూ అప్రమత్తంగా ఉండాలి మాజీ మంత్రి

### అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎన్నికలకు ముందు గతంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పనుల గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు.ముఖ్యంగా హెచ్ ఎండి ఏ,ఎస్ ఎన్ డి పి నాళాలు, మెయిన్ రోడ్స్, ఇంటర్నల్ రోడ్స్, స్ట్రీట్ లైటింగ్, త్రాగునీరు వంటి పలు అంశాలపై చర్చించారు. అసంపూర్తిగా ఎక్కడైనా పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ , కమిషనర్, రఘు, మరియు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సుర్న గంటి అర్జున్, కార్పొరేటర్లు జే. భారతమ్మ కొమరయ్య యాదవ్, భీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, సమ్ రెడ్డి స్వప్న వెంకటరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, కవిత రామ్ రెడ్డి, రోహిణి రమేష్, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, ఏనుగు రామిరెడ్డి సుక్కా శివకుమార్, యాతం పవన్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, మర్రి జగన్మోహన్ రెడ్డి, ఎస్కే ఖలీల్ పాషా, సమైక్య జ్యోతి అశోక్ మరియు అధికారులు హెచ్ఎం డబ్ల్యూ డి ఈ హరీష్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ జ్యోతి రెడ్డి ఆర్ వో చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఈ మరియు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు అందజేసిన ఎం.ఈ.ఓ. ఆంధ్రయ్య



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్, ఏరుగట్ల మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదోన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం రెండు మండలాల్లో గల విద్యార్థులకు సరఫరా చేసిన పాఠ్యపుస్తకలను మోర్తాడ్ మండల ఎం.ఈ.ఓ ఆంధ్రయ్యా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ ఆంధ్రయ్య మాట్లాడుతూ మోర్తాడ్ మరియు ఏరుగట్ల మండలానికి 2024-25-సంవత్సరానికి సంబంధించిన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు 16,839 సరఫరా చేసిందని, అదేవిధంగా ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు 13,000 నోట్ బుక్కులు ప్రభుత్వం సరఫరా చేసిందని ఎం.ఈ.ఓ తెలిపారు. ఈనెల 12,న, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో, మన మోర్తాడ్, ఎర్గట్ల, మండలాల్లో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సోమవారం రోజున, ప్రభుత్వం సరపర చేసిన పాఠ్యపుస్తకాలను, నోట్బుక్కులను మోర్తాడ్ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఎయిర్ గట్ల మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలను నోట్ బుక్కులను మండల కార్యాలయం నుండి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేస్తారని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిఆర్పిలు సాయిరాం, సురేష్, మహేందర్ ,పరిమళ, ఐ.ఇ.ఆర్. పి.లు మధు శేఖర్, ప్రేమలత, పండరి పాల్గొన్నారు.

## నేడే మోర్తాడ్ మండల కార్యాలయం వద్ద అక్రమ రేషన్ బియ్యం వేలం - మోర్తాడ్ తాసిల్దార్

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో ఈ నెల 11న అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని వేలం వేస్తున్నట్లు మోర్తాడ్ తాసిల్దార్ సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేస్తున్న బియ్యాన్ని దక్కించుకునేవారు వెయ్యి రూపాయల ధరావత్తు చెల్లించి, వేలంలో పాల్గొనాలని తాసిల్దార్ వెయ్యి రూపాయల తర్వాత చెల్లించిన వారికే బియ్యం వేలంలో పాల్గొనే అవకాశం ధరవాతు చెల్లించని వారు పాల్గొనవద్దని ఆయన సూచించారు.గతంలో అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారని, అక్రమంగా తరలిస్తున్న రేషన్ పట్టుకున్న బియ్యాన్ని ఈ నెల 11న అక్రమంగా పట్టుకున్న వంద మూడు క్వింటాల్ల 90 కిలోల బియ్యాన్ని వేలం వేస్తున్నట్లు, ధరవత్తు చెల్లించిన వారు ఉదయం 11 గంటలలోపు హాజరుకావాలని ఆయన కోరారు. ఒకే రోజు ధరవత్తు చెల్లించడం, వేలంలో పాల్గొనడం పట్ల అధికారుల పట్ల పలు అనుమానాలు వెలువెత్తుతున్నాయి. ఈనెల 11న జిల్లా సంయుక్త కలెక్టర్(సిఎస్) జారీ చేసిన ఉత్తర్వులు నెంబర్.సి.56/44/2024-2, తేదీ 26.04.2024 ఉత్తర్వుల ప్రకారం తరలిస్తూ పట్టుబడిన ఒక వంద, మూడు క్వింటాళ్ల 90 కిలోల బియ్యాన్ని వేలం వేయాలని గత వారం రోజుల క్రితం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా జిల్లా రెవెన్యూ అధికారులు మాత్రం ఒక్కరోజు ముందుగానే రోజున వేలం బియ్యాన్ని వేస్తున్నామని, బియ్యం వేలం రోజే ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని మోర్తాడ్ మండలతాసిల్దార్ ఒకరోజు ముందుగా సోమవారం రోజున ప్రకటన విలేకరులకు అందించడం పట్ల, రెవెన్యూ అధికారుల తీరుపట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బియ్యం వేలం వేస్తున్న వార్తను కనీసం వారం రోజులు ముందుగా ప్రకటించి, వేలంలో పాల్గొనేవారు దరవాత్తులు చెల్లించి వేలంలో పాల్గొనే విధంగా అధికారులు గతంలో నిర్ణయం తీసుకొని సక్రమంగా ముందస్తు సమాచారం అందించి బియ్యాన్ని వేలం వేశారు. కాగా ఈసారి ప్రస్తుత తాసిల్దార్ ఒకరోజు ముందుగానే అక్రమ రేషన్ బియ్యం వేలం వేస్తున్నట్లు, ధరవత్తు 1000 రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఒక ప్రకటనలో విలేకరులకు తెలపడం మరింత అధికారుల తీరు పట్ల పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. సాక్షాత్తు జిల్లా సంయుక్త కలెక్టర్ ఉత్తర్వులు గత వారం క్రితం జారీ చేసినప్పటికీ మండల రెవెన్యూ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, జిల్లా అధికారుల ఆదేశాల పట్ల, విధుల పట్ల, ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో ఇట్టే తెల్లమవుతుందని సర్వత్ర విమర్శలు గుర్తిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన, అధికారుల తీరు మారకపోవడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.
%ళి18:45, 10/06/2024ఠ ం91 94406 77701: వఅఎ

## ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ

### - గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న చిన్నారులకు మంత్రి పొంగులేటి అభినందన



అక్షర విజేత నేలకొండపల్లి ఖమ్మం : ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నటరాజ నృత్య కళానికేతన్ 48 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో తమ నృత్య ప్రదర్శనలు చేసిన సందర్భంగా పలువురు చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ ... పాశ్చాత్య దేశాల్లో కూడా ప్రాచీన కళలకు ఆదరణ లభిస్తోంది అని తెలిపారు. ఇతర దేశాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా కూచిపూడి,భరత నాట్యం, కథక్ తదితర కళలలో మంచి ప్రాచుర్యం పొంది జాతీయ, అంతర్ జాతీయ, రాష్ట్ర స్థాయి లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని చెప్పారు. నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు, మాస్టార్ ఎస్. మాధవరావు 48 సంవత్సరాలుగా వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని మాధవరావుకు సూచించారు. . పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా ఉన్న భరత నాట్యం, కథక్ తదితర అంశాలపై నేటితరం చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేసిన అందెల శ్రీరాములు యాదవ్





అక్షర విజేత మహేశ్వరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి ని ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు. గతంలో తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడిన కిషన్ జీ సేవలను మళ్లీ కొనసాగించేందుకు మోడీ 3.0 ప్రభుత్వంలో చోటు దక్కడం తెలంగాణ ప్రజల అదృష్టం అన్నారు శ్రీరాములు.అంతకు ముందు కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న బండి సంజయ్ ను సన్మానించారు.
ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రమేష్ గౌడ్ సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

### పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



అక్షర విజేత చొప్పదండి తెలంగాణ ఉద్యమ నాయకులు, గౌడజాతి ముద్దుబిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న తెలంగాణ ద్రోహి హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఒక బీసీ ముద్దుబిడ్డ రాజకీయంగా ఎదుగుతుంటే..చూసి ఓర్వలేని అగ్రకులానికి చెందిన కౌశిక్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై నిందలు వేయడం తగదన్నారు మరోసారి కౌశిక్ రెడ్డి పొన్నం ప్రభాకర్ పై తప్పుడు కూతలు కూస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, తెలంగాణలో కౌశిక్ రెడ్డిని ఎక్కడ తిరగకుండా తరిమి కొడతామని పట్టణ అధ్యక్షులు తిరుపతి గౌడ్ హెచ్చరించారు.

## నాగారం గ్రామం లో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో(డ్వాక్రా గ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాలు నాగారం గ్రామ%శీ%లో తేదీ 12 జూన్ 2024 బుధవారం రోజున ఉదయం నాబార్డ్ అధికారులచేత ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమము మహేశ్వరం మడలం నాగారం గ్రామపంచాయితీ కార్యాలయం పై అంతస్తుల నిర్వహించడం జరుగుతుంది కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు,వనీయులు క్రాంతి, విచ్చేశారు ఆమె మాట్లాడుతు ఈ ఉచిత శిక్షణ శిబిరాలను(డోక్రాగ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళల పదో తరగతి ఉత్తీర్ణాయి టైలరింగ్ కటింగ్ కుట్టడం వచ్చి ఉండాలి ఆసక్తి కలిగి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకుని సొంత వ్యాపారం చేసుకోవాలని మీకు ఆన్లైన్ బిజినెస్ గురించి మరియు యూనిట్స్ ఏర్పాటు చేసి మెటీరియల్స్ ఇచ్చి మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని మరియు శిక్షణ తర్వాత స్టైఫండ్.ఇచ్చి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్,రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా,కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ శ్రీమతి సబిత,
నాగారం గ్రామ మాజి సర్పంచ్
శ్రీమతి బండారి లావణ్య లింగం ముదిరాజ్ వివిధ గ్రామాల స్వయం సహాక సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి,





అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం ,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రిమహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడి ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




విజేత
మంగళవారం జూన్ 11,2024
హైదరాబాద్

## అంగన్వాడి కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత ట్రస్ట్ చైర్మన్ రంగా వెంకట్ గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :-
సమాజ సేవ కార్యక్రమాలు లక్ష్యంగా ఎల్లాగౌడ్ ట్రస్ట్ పని చేస్తుందని ట్రస్ట్ చైర్మన్ రంగా వెంకట్ గౌడ్ అన్నారు. సోమవారంజగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి రంగా ఎల్లాగౌడ్ జ్ఞాపకార్థంగా ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా అంగన్వాడి టీచర్లు ఫ్యాన్లు లేవని పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే ట్రస్ట్ ద్వారా సీలింగ్ ఫ్యానులు అందించడం జరిగిందని చెప్పారు. అలాగే గ్రామంలో అన్ని రకాల సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు ట్రస్ట్ చైర్మన్ వెంకట్ గౌడ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నర్సింలు గౌడ్,చంద్రశేఖర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగరాజు,వెంకట్, గిరిదర్ రావు,కర్ణాకర్,రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజులి



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )
క్రీడలు మానసిక ఉల్లాసమే కాకుండా శరీర దృఢత్వాన్ని కూడా పెంపొందిస్తాయని మర్కుక్ మండల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు అన్నారు. ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఉమ్మడి జగదేవపూర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు జెర్సీని అందించారు. లీగ్ లో మొదట తలపడిన ఎర్రవల్లి మరియు శివారు వెంకటాపూర్ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా స్వేరోస్ నెట్వర్క్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్ని కృష్ణ, మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ, డైరెక్టర్ ఎస్పీ పరశురామ్, సీనియర్ క్రీడాకారులు ప్రభాకర్, శేఖర్, కర్ణాకర్ రాజు, శ్రీకాంత్, నవీన్, గౌతమ్, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో ఎంపీపీ



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకై ప్రైవేటుకు ధీటుగా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం చురుగ్గా కొనసాగుతుంది,సోమవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎంపీపీ అగంతపు రవళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల సిబ్బంది ఎంపీపీని శాలువాతో సన్మానించారు.



## నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి




అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )
మర్కుక్. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న నాయి బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం సమక్షమ పథకాలు అందించిఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు.. ఔషలస్వామి నాయి అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాతూరు గ్రామంలో సోమవారం రోజున ఒక సమీక్షంలో ఆయన మాట్లాడారు రెక్క డీతే గాని డొక్కాడని నాయి బ్రాహ్మణులు కులవృత్తులను నమ్ముకొని త్రీవ ఆర్థిక ఇబ్బందులతో సతమతం కావడం జరుగుతుందన్నారు.నాయి బ్రాహ్మణ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి ప్రభుత్వం సబ్సిడీపై సెలూన్ షాపులకు లోన్స్ పాటు రుణాన్ని అందించి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీ పార్థీశ్వర స్వామి ఆలయంలో మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు పూజలు

**108 కొబ్బరి కాయలు కొట్టిన మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు**

**రఘునందన్ రావు ఎంపీ గా గెలిచిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం హర్షణీయం**



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని పురాతన దేవాలయం శ్రీ పార్థీశ్వర ఆలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఉమ్మడి దౌల్తాబాద్ మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న తలారి నర్సింలు మాట్లాడుతూ మెదక్ ఎంపీ గా రఘునందన్ రావు విజయం సాధించడం కేంద్రం లో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రిగా చూడాలని మొక్కిన మొక్కులు చెల్లించడం జరిగిందని అన్నారు. నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం మరింత బలపడుతుందని అన్నారు.

## ఉద్యమకారుల కోరికల్ని తీర్చాలని తెలంగాణ, ముంబైకర్ల డిమాండ్




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
గత ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయుఎఫ్) డిమాండ్ చేసింది. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్రాంట్లలో ఎఫ్ఏఆర్ తో సంబంధం లేకుండా కార్యకర్తలకు వెంటనే 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలన్నారు. ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డులు, పెన్షన్, ఉచిత బస్ పాస్, హెల్త్ కార్డులు, వడ్డీ లేని రుణాలతోపాటు సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోటా కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సీజన్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలును నిలిపివేసిందని, వెంటనే పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని అధ్యక్షులు కోరారు. ఈ మిటింగ్లో ప్రతి సారిలాగానే ఈసారి కూడా ముంబై పోరాటగడ్డ నుంచి టీయుఎఫ్ ముంబై శాఖ ఉద్యమకారులు పాల్గొనడం విశేషం. ఈ మేరకు ముంబై ప్రతినిధులు గ్యారా శేఖర్ మహారాజ్, సి.ఎచ్ గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలో ఇతర చిన్న రాష్ట్రాలు ఏర్పడిన వాటిలో ఉద్యమకారులకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఇందులో ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమ వీరస్వామి, బి.ఇంద్రకుమార్, కన్వీనర్లు గుండేటి ఐలయ్య యాదవ్, దుగ్గాని శ్యామల, సదయ్య, జీ. వెంకటేష్ గౌడ్, జంగా సుదర్శన్, కోఆర్డినేటర్ కె.నరేందర్ గౌడ్, కె. సురేందర్ రెడ్డి, పి. యాదిరెడ్డి తదితర్లు పాల్గొన్నారు.

## ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల అడ్మిషన్స్ క్యాంపెనింగ్ నిర్వహణ




అక్షరవిజేత, దేవరకొండ
స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి నాయక్ ఆదేశానుసారం కళాశాల అధ్యాపకులు దేవరకొండ నియోజకవర్గ పరిధిలో గల అన్ని జూనియర్ కళాశాలలకు వెళ్లి , అడ్మిషన్స్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బ్రౌచర్ ల ను ఆవిష్కరించడమే కాకుండా, బ్యానర్ కట్టి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో దేవరకొండ బాలుర జూనియర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి మల్లయ్య, దేవరకొండ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి . సునీత, ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ ఎన్.బాల, ఎం కె ఆర్ అధ్యాపకులు జి లింగారెడ్డి, సిహెచ్ లింగమయ్య, డాక్టర్ కే రేణుక, సురేష్, వెంకటయ్య, శివ, మహేష్, తదితర అధ్యాపకులతో పాటు జూనియర్ కళాశాలల అధ్యాపక బృందాలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## భీమవరం లో ఘనంగా నందమూరి బాలకృష్ణ 65 వ పుట్టినరోజు వేడుకలు....





లిఅక్షరవిజేత,భీమవరం:
తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కార్యాలయం నందమూరి బాలకృష్ణ 65 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం భీమవరం ఎమ్మెల్యే అంజి బాబు కేక్ కట్ చేసి బాలకృష్ణ కి శు భాకాంక్షలు తేలిపారు. నందమూరి బాలకృష్ణ అండ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు పడమట సోమేశ్వరరావు సెక్రెటరీ సాంబ్రాణి నాగబాబు నంద మూరి యువసేన జిల్లా అధ్య క్షులు చిలుకూరి రామకృష్ణ చౌదరి వీరి ఆధ్వర్యంలో భీమ వరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పాలు బ్రెడ్డు ఫుడ్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు చల్లబోయిన గోవిందు టిడిపి పట్టణ కార్య దర్శి గూడూరు సుబ్బారావు కట్ట త్రిమూర్తులు ఎలమంచిలి శ్రీనివాస్ పాల పెద్దబ్బులు బొక్క శ్రీనివాస్ పెద్దిరాజు విజ్రోతి రాఘవులు చింతపల్లి బాలాజీ దొంగ వెంకటేశ్వరరావు గూడూరు రామకృష్ణ ఎద్దు ఏసు పాదం ఆంజనేయరాజు జయరాజు లేదురు మల్లి గంగాధరం మాంతి గణపతి మునుగుర్తి ప్రకాష్ చల్ల బోయిన కిరణ్ గూడూరి రమేష్ సాంబమూర్తి బుర్ర దుర్గాప్రసాద్ గొల్లగాని దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూన్ 11,2024

## చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది : ఎమ్మెల్యే





అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీరామ కుంట చెరువును అధికారులతో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ మనిషి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే మనుగడ సాధ్యమని, భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రజా ప్రతినిధులతోపాటు, అధికారులు, ప్రజలపై ఉందన్నారు. గతంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ అంటే ముంపుకు గురయ్యే ప్రాంతంగా ముద్రపడిందని కానీ గత పదేళ్ల కాలంలో ఎంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ వరద ముంపును తొలగించడంతో నేడు ఇక్కడి ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులుగా మేము సంతోషంగా ఉంటామన్నారు. ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తుర్క చెరువు, జంగారి కుంట, శ్రీరామ కుంట, ఎల్లం బాయి కుంటలకు సరిహద్దులను నిర్ణయించి చెరువు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో చెరువులను ఆహ్లాదభరితంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు, డిఈలు దాసయ్య, శ్రీనివాస్, ఏఈఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజ్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు సామాన్య కార్యకర్త నేడు కేంద్రమంత్రి...
### ఓర్పు సహనమే ఆయన్ని అగ్రస్థానంలో నిలబెట్టింది...

లిఅక్షరవిజేత,భీమవరం :
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కు చెందిన నర్సాపురం పార్లమెంట్ సభ్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సుమారు రెండు లక్షల 50 వేలు అత్యధిక ఓట్ల మెజార్టీతో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా గెలుపొందిన శ్రీనివాస్ వర్మ ప్రస్థానం ఒక సామాన్య కార్యకర్త నుండి సుమారు 35 ఏళ్ల పాటు ఒకటే పార్టీ ఒకటే జెండా అని అంకితభావం పనిచేసిన శ్రీనివాస్ వర్మ కు బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రి స్థానంలో చోటు కల్పించింది కేంద్ర మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం మహొూత్సవం సందర్భంగా ఇటీవల నర్సాపురం జనసేన పార్టీ తరపున పోటీ చేసి సుమారు 60 వేల మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీ అభ్యర్థిగా ఎంపికైన బొమ్మిడి నాయకర్ శ్రీనివాస్ వర్మ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న బిజెపి ఓబీసీ నాయకులు ఉదయ్



అక్షరవిజేత, పాపన్నపేట
ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారిని సోమవారం సాయంత్రం బిజెపి పార్టీ ఓబీసీ సెల్ నాయకులు ఉదయ్ కుమార్ వారి బృందంతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఓబీసీ నాయకులు ఉదయ్ కుమార్ వారి బృందంతో గుమ్మడిదల నుండి పాదయాత్రగా ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చారు.పార్లమెంట్ సభ్యునిగా రఘునందన్ రావు గెలుపు సందర్భంగా పాదయాత్ర నిర్వహించినట్లు ఉదయ్ తెలిపారు. పాదయాత్రకు మండల బిజెపి అధ్యక్షులు బికొండ రాములు ఏడుపాయల వనదుర్గా మాత సన్నిధిలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు సుంకరి కిష్టయ్య, నాగ్సన్ పల్లి బిజెపి భూథ్ అధ్యక్షులు రామచందర్, నాగరాజు కార్యకర్తలు, మండల మైనార్టీ మోర్చాఅధ్యక్షులు గౌస్ పాషా పాల్గొన్నారు.

## ఆహారమే ఆరోగ్యం - ఆహారమే అనారోగ్యం



అక్షర విజేత,చొప్పదండి:
ప్రస్తుత కాలంలో అందరూ ఆరోగ్యాన్ని గుల్ల చేసే ఆహార పదార్థాలపై మక్కువను చూపుతున్నారు. రెస్టారెంట్లలో, బయట ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో లభించే ఆహారం పరోక్షంగా బెడ్ రెస్ట్ తీసుకోమని చెబుతుంది. అందులో ఎలాంటి సందేహాలు లేవు అని అనవచ్చు.

- వంటింటి ఆహారం ఆరోగ్యాన్ని ఆహ్వానిస్తుంది.
- తిన్నోళ్ళకు తిన్నంత కండ.

లి కండ బలం రావడానికి గట్టిగా తింటే సరిపోదు.
తిన్నవి కల్తీ లేని నాణ్యమైన పదార్థాలై ఉండాలి. కానీ ఇప్పుడు బయట కనిపించే పదార్థాలు కలుషిత ఆహారం, మద్యం, మాంసం వల్ల అతి సారం, అలర్జీలు, లివర్, క్యాన్సర్, హార్ట్ ఎటాక్ వస్తుంటాయి. అని అందరికీ తెలుసు. మద్యం తాగితే జార, చోర, జూదం, వ్యభిచారం, స్మోకింగ్ దురలవాట్లు అలవాటై ఇల్లు, ఇల్లాలు, ఒళ్ళు, గుళ్ళ అవుతున్న అయినా మానరు. నాణ్యత, శుభ్ర మైన ఆహారాన్ని తినడం వల్ల 200 రకాల అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చు అని డబ్లుఎచ్ఓ చెబుతోంది. ఈ రోజుల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగులు వారాంతం లో కనీసం 2/3 రెస్టారెంట్ల లో బిర్యానీ, మటన్ చికెన్ క్రరీ కూర్మ కుమ్మేస్తున్నారు. ఆ తరువాత పిల్లల ప్లానింగ్ కోసమని ఆసుపత్రికి వెళితే దీర్ఘ కాలం కలుషిత ఆహారం తినడం వల్ల మీలో సంతానోత్పత్తి తగ్గిందని చెప్పడం తో వారు ఆశ్చర్య పోతున్నారు. పట్టణాల్లో పట్టభద్రులు వండుకునే తీరిక లేక తరచూ బయట రెస్టారెంట్లలో, ఆన్లైన్ లో ఆర్డర్ చేయగానే ఇంటి ముందుకు వచ్చే కలుషిత ఆహారం తింటున్నారు. జ్వరం వచ్చిందని ఆసుపత్రికి వెళితే కామెర్లు, కిడ్నీ డిసీజ్ లు తినే కలుషిత ఆహారం, నీటి వల్లే వస్తున్నాయి అని వైద్యులు చేబుతున్నారు. చాలా మంది సాయంత్రమైతే వేడి వేడిగా తినాలని వెళ్ళి తిని ఇంకా తినాలని ఇంటికే ఆర్డర్లు పెట్టుకుంటారు. కానీ వాటి రుచి గురించే తప్ప నాణ్యత, శుభ్రతల్ని పెద్దగా పట్టించుకోవటం లేదు. ఫలితంగా తీవ్ర అనారోగ్యాలు కొని తెచ్చుకుంటున్నారు. 56 రకాల అనారోగ్యాలు బయట తినే పెంట తిండి వల్లే వస్తున్నాయి అని వైద్యులు చెపుతున్నారు. అయినా మద్యం, మాంసం, జూదం, వ్యభిచారం వంటి దురలవాట్లు ను మానరు. దుస్సంగత్యం వీడరు. శుచి శుభ్రత, నాణ్యత పదార్థం లు తినరు. ఆరోగ్యాన్ని ఆహ్వానించరు. సత్సంగం చేయరు. హరి యని రెండక్షరములు పలకరు.

## ప్రజా సంక్షేమ రుణాలపై బ్యాంకర్లతో చర్చ కలెక్టర్ మను చౌదరి




అక్షర విజేత సిద్దిపేట
సోమవారం రోజు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశం మందిరంలో 2024 మార్చి త్రైమాసికానికి సంబంధించి డిసిసి సమావేశం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ నాబార్డ్ లీడ్ బ్యాంక్ మరియు ఇతర శాఖలకు చెందిన ఇతర ప్రముఖులు 2024-25 సంవత్సరానికి 7218 కోట్ల రూపాయల జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ను ప్రారంభించారు.ఆర్బీఐ ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ ప్లాన్ మరియు ఆర్థిక అక్షరాస్యత అమలులో ప్రణాళికను చర్చించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్య రంగాన్ని రూ.5581 కోట్ల లక్ష్యానికి గాను 4268 కోట్లు రుణాలు మంజూరు చేసింది ,ఇది 76.48 శాతం అచీవ్మెంట్. సమావేశంలో %బాెెె% కార్పొరేషన్, పీఎం విశ్వకర్మ, ఎస్ టి కార్పొరేషన్లు, హార్టికల్చర్, వ్యవసాయం, డి ఆర్ డి ఎ . ఎం ఈ పి ఎం ఎ రుణాల పెండింగ్ మరియు దాని సాధన గురించి చర్చించారు. అలాగే శాఖలు, బ్యాంకులను సమన్వయం చేసి పెండింగ్లో ఉన్న వివిధ రుణాలను 15 రోజుల్లోగా మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ ఎస్ ఈ టి ఐ.నాబార్డ్ మత్స్యకార మహిళల శిక్షణ మరియు ఇతర మహిళా ఆధారిత స్వయం ఉపాధి పనుల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ముద్ర మరియు ఎస్ యు ఐ. కింద బ్యాంకులకు ప్రత్యేక లక్ష్యాలు ఇవ్వబడతాయి. డిపిఓ మరియు ఇతర విభాగాల సహాయంతో అసంఘటిత సామాజిక రంగ ప్రజలందర. జే జే బి వై. మరియు సురక్షా భీమా యోజన కింద కవర్ చేయబడతారు. వ్యవసాయ మరియు హార్టికల్చర్ రంగాల ఉత్పత్తుల ద్వారా జిల్లాలో బ్యాంకుల సహకారంతో పరిశ్రమల ఏర్పాటు పై సంయుక్తంగా పరిశీలించాలని వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారుల ఆదేశించారు. కలెక్టర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్డిఎం సత్యజిత్ క్లీన్ నోట్ పాలసీకి సంబంధించిన ఇతర పారామితులను సమీక్షించారు, శిక్షణ మరియు బ్యాంకు లింకేజీ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్హెచ్వికాస్, ఆర్ఎం మాధవి, బాలనాగు, నాబార్డ్ డీడీఎం, ఆర్బీఐ ఎల్డీవో తాన్య, అన్ని కంట్రోలింగ్ అధికారులు, జిల్లా అధికారులు ఈ డీసీసీ సమావేశంలో పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



అక్షర విజేత కొండపాక
కొండపాక జూన్ 10 కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో 1997 98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు సోమవారం ఓ రిస్సాట్ అపూర్వ సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు తమ తమ జ్ఞాపకాలను ఒకరికొకరు షేర్ చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, కిష్టయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, రమేష్, విట్టల్ రెడ్డి, జగన్మోహన చారి, దామోదర్ రెడ్డి, మహేందర్, రవీందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ , కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఆనాటి ఉపాధ్యాయులైన నాగేందర్, మల్లేశం, సంజీవరెడ్డి , జహిర్ ఖాన్ , పద్మశ్రీ లను ఈ సందర్భంగా సత్కరించారు.

## దొంగతనాలు,గంజాయి సరఫరా చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించండి



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పోలీస్ అధికారులతో సమీక్షించి దేవరకొండ పట్టణంలో దొంగతనాలను అరికట్టుటకు యువత గంజాయి, ఇతర మత్తు మాదకద్రవ్యలపైన ఉక్కుపాదం మోపాలని సూచించారు.నేరస్తుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకి అందుబాటులో ఉండి న్యాయం జరిగేలా చూడాలి అని పోలీస్ అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

## ప్రజావాణీ అర్జీలను స్వీకరించిన కలెక్టర్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ప్రజావాణిలో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. సత్వరమే వారి అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అసయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు

ప్రజావాణిలో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. సత్వరమే వారి అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అసయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు

